క్లుప్తంగా

ఆలయాల్లో ధనుర్మాస పూజలు



పూజలందుకుంటున్న వాసవీ కన్యకాపరమేశ్వరీ

రామాపురం : మండలంలోని పలు ఆలయాల్లో ధనుర్మాసంలో ప్రాతఃకాలాన్నే పూజలు, అభిషేకాలు, నివేదనలు జరుగుతున్నాయి. ఏటా ఈ ధనుర్మాస పూజలు డిసెంబర్ 16 నుంచి జనవరి 14 వరకు మకర సంక్రమణం వరకు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఏడాదిలో ధను సక్రమణంలోకి రవి ప్రవేశంతో ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో వైష్ణవ ఆలయంలో పూజలు విశేషంగా జరుగుతాయి. మండలంలో నీలకంఠ్రావుపేటలోని శ్రీ కోదండరామాలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఈ పూజలు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయాల కమిటీలు తెలియజేశాయి.

అన్నదానం



ఆహారం తీసుకుంటున్న వృద్ధులు, చిన్నారులు

ఓబులవారిపల్లె : జీవనజ్యోతి ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో బుధవారం ఎన్‌ఆర్‌ఐ నాగినేని రమేష్‌నాయుడు కుమార్తె నాగినేని మైత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పాణ్యం సుబ్రమణ్యం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

తోటి ఉపాధ్యాయుడికి సాయం



నగదు అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరీ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ అనారోగ్యంతో తిరుపతి అమరరాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్పందించిన పాఠశాల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం నాగేంద్ర కుమార్ సతీమణి లక్ష్మీదేవికి కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డిల చేతులమీదుగా రూ.1.05లక్షల నగదు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ రహదారి సమస్య పరిష్కారం



జేసీబీ సాయంతో రోడ్డు పనులు చేయిస్తున్న అధికారులు

వీరబల్లి : అతి పురాతనమైన చెన్నకేశవస్వామి ఆలయానికి వెళ్లే దారి సమస్యను బుధవారం మండల అధికారులు పరిష్కరించారు. సోమవరం పంచాయతీలో మాండవ్య నది ఒడ్డున ఆలయం ఉంది. బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 50 ఏళ్ల నుంచి పరిష్కారం కాని ఆలయానికి రోడ్డు సమస్యను తహసీల్దార్ శ్రావణి, ఎస్‌ఐ మోహన్‌నాయక్‌లు కలిసి వివరించారు. వెంటనే స్పందించిన అధికారులు ఆలయానికి వెళ్లే రహదారిని పరిశీలించారు. రోడ్డు మార్గాన్ని ఆక్రమించుకున్న రైతులతో మాట్లాడారు. వారికి నచ్చజెప్పి ఆలయానికి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. అనంతరం జేసీబీ సాయంతో పనులు ప్రారంభించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు తాగునీటి ట్యాంక్ వితరణ



నీటి ట్యాంకును పాఠశాలకు వితరణ చేస్తున్న మానవత సభ్యులు

సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకును విరాళంగా అందజేసినట్లు ఆ సంస్థ కన్వీనర్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. పాఠశాలలో నీటి సమస్య ఉండటంతో ప్రిన్సిపల్ శివకృతి మానవత సంస్థ వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లింది. స్పందించిన సంస్థ సభ్యులు బుధవారం 2 వేల లీటర్ల తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. ట్యాంకు ఏర్పాటుకు అడిగిన వెంటనే స్పందించి వితరణ చేసిన మానవత కన్వీనర్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి, సంస్థ సభ్యులను ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రపురెడ్డి ఆనందరెడ్డి, మానవత సంస్థ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చెంగల్‌రాయుడు, రాయవరం అజయ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

• పనుల్లో నిమగ్నమైనారు

గత ఖరీఫ్ సీజన్‌లో నీటి ఎద్దడి కారణంగా రైతులు పంటల సాగుకు దూరంగా ఉన్నారు. అల్పపీడనాలు, ఫెంగల్ (ఫెయింజల్) తుపాను కారణంగా వర్షాలు ఆశాజనకంగా కురవడంతో చెరువుల్లోకి నీరు చేరింది. దీంతో రైతులు తమ పొల్లాలను రబీ సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. పలువురు రైతులు నాట్లు వేసే పనిని సైతం చేస్తున్నారు. పంటకు నీరందని.. దిగుబడులు పొందేలా చూడాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా సుండుపల్లె మండలంలోని ఏటిగడ్డ రాచపల్లి, పెద్దబలిజపల్లి గ్రామాల్లోని రైతులు బుధవారం తమ పొల్లాల్లో వ్యవసాయ పనులు, వరి నాట్లు వేస్తున్న చిత్రాలను 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

– సుండుపల్లె



రబీ సాగుకు పొలంలో ట్రాక్టర్‌తో దుక్కులు వేసి సిద్ధం చేస్తున్న రైతు



పొలంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు



ఉదయాన్నే పొలం పనులకు వచ్చిన మహిళలు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెనగలూరు : ఈటమాపురం పంచాయతీ మూగవారిపల్లి దళితవాడలో రూ. 6 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. పనులను ఎంపీడీఓ విజయారావుతో కలిసి సంబంధిత అధికారులు పరిశీలించారు. నాణ్యతగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

23న జరిగే ర్యాలీని జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : మానవాళి మనుగడను దృష్టిలో పెట్టుకుని ఈనెల 23న నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని సేవ్ ఎర్త్ – నోవార్ సంస్థ వ్యవస్థాపకులు డి.సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా యుద్ధాలను నివారిద్దాం – భూమిని కాపాడుకుందాం అన్న నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. యుద్ధాల వలన కలుగుతున్న నష్టాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈనెల 23న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం, అనంతరం ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సంస్థ ప్రతినిధులతో కలసి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించామన్నారు. ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

గ్రామాలలో పరిశుభ్రతను పాటించాలి

రామాపురం : మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఉమ్మడి వైఎస్సార్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మైథిలి అన్నారు. స్థానిక మండల పరిషత్ సభా భవనంలో బుధవారం గ్రామాల అభివృద్ధిపైన సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సాధించాలని, గ్రామస్థాయి అధికారులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సాధించాలన్నారు. గ్రామాలలో నిరుపేదలు లేకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా చిన్నచిన్న కుటీర పరిశ్రమల ద్వారా పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. గ్రామాలలో పరిశుభ్రతను పాటించాలని, మరుగుదొడ్ల వినియోగం పెంచాలని అలానే మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నివారణపై దృష్టి సాధించాలన్నారు. మహిళలలో నిర్లక్ష్యరాసులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జాషువా, ఏఓ చాంద్‌బాషా, వీఆర్‌ఓలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రామాపురం: మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ మైథిలి



వీరబల్లి: శిక్షణా తరగతుల అనంతరం..

రెండవ రోజు కొనసాగిన శిక్షణా కార్యక్రమం

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని ఎంపీపీలో ఉన్న సభా భవనంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమం రెండవరోజు బుధవారం ఎంపీడీఓ ప్రసాద్ అధ్యక్షతన కొనసాగింది. ఈ శిక్షణకు పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. వీరికి గ్రామీణ ప్రాంతాలను ఏయే అంశాలపై అభివృద్ధి చేయాలో వాటిపై కడప జిల్లా అబ్జర్వర్ భార్గవి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ రాజవర్ధిని, ఏపీఓ శివశంకర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తులసీరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర పాలనపై ముగిసిన శిక్షణా తరగతులు

వీరబల్లి : మండలంలోని మండలస్థాయి అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లకు సుస్థిర పాలనలో భాగంగా ప్రణాళిక తయారీపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రెండో రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నూర్జహాన్ మాట్లాడుతూ శిక్షణా తరగతులలో నేర్చుకున్న సుస్థిర పరిపాలనపై ప్రణాళిక తయారు చేసే విధానంలో ప్రభుత్వ సూచనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రామచంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

సంబేపల్లె : మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర స్థానికీకరణ అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. మండల స్థాయి అధికారులతో పాటు పలు శాఖ అధికారులకు మండల అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమాన్ని చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, వైద్యం, ఇంజనీరింగ్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సరైన రికార్డులతో సమస్యలు పరిష్కరించుకోండి



గాలివీడు: అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ



ఒంటిమిట్ట: మండలంలోని మంటపంపల్లెలో..

గాలివీడు : భూ సమస్యలకు పరిష్కార వేదికలు రెవెన్యూ సదస్సులని ఆర్డీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ వివాదాలు, సరిహద్దు, మ్యుటేషన్, ఆక్రమణలు తదితర సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రైతులు పూర్తి స్థాయి భూ రికార్డులతో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘురాం, తహసీల్దార్ భాగ్యలత, డీటీ శ్రీధర్, ఆర్‌ఐ బాలాజీ పాల్గొన్నారు.

రేకుల షెడ్లను తొలగించండి

పట్టణంలోని గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న ఆర్‌అండ్‌బీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆర్డీఓ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలపై ఆరా తీయగా ఆక్రమణదారులకు గతంలో 7 నోటీస్ అందించి 15 రోజుల గడువు ఇచ్చామని వారు స్పందించకపోవడంతో తదుపరి 6 నోటీస్ అందించామన్నారు. పోలీసుల సహకారంతో జేసీబీ యంత్రాలతో బుధవారం ఆక్రమణలను తొలగించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ ఆయన దృష్టికి తెచ్చారు. అంతేగాక గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గాంధీ విగ్రహం చుట్టూ ఉన్న చికెన్ సెంటర్లను, రేకుల షెడ్లను తొలగించనున్నట్లు స్పష్టం చేశారు.

మంటపంపల్లిలో..

ఒంటిమిట్ట : మండలంలోని మంటపంపల్లె గ్రామ పంచాయతీలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భూ సమస్యలపై ప్రజలను మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య స్వయంగా అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణమ్మ, డిప్యూటీ తహసీల్దార్ అంజనా గౌరీ, మండల సర్వేయర్ ప్రియాంక, వీఆర్‌ఓ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ సుంకేసుల బాషా, నాయకులు ముద్దుకృష్ణా రెడ్డి, బొబ్బిలి రాయుడు, మౌలాలి, శంకర్ రెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


దొండ్లోపల్లిలో..

పుల్లంపేట : మండల పరిధిలోని దొండ్లోపల్లి గ్రామంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో సర్పంచ్ మణి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 అర్జీలు అందాయని, భూములకు సంబంధించి 16, రేషన్‌కు సంబంధించి 4, పింఛన్‌కు సంబంధించి 5, ఇంటిపట్టాలు కావాలని 3 అర్జీలు అందాయని వారు తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడికి నివాళి

నందలూరు : మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొర్లగుంట సుబ్బరామయ్య (60) అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సుబ్బరామయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, ఉప సర్పంచ్ ఇబ్బు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుండు మల్లికార్జున రెడ్డి, కొర్లకుంట సుధాకర్, శ్రీనివాసరాజు, నరసారెడ్డి, ఆనాల మధు యాదవ్, మహబూబ్ బాషా, మోడపోతుల సుధాకర్, పసుపులేటి శంకర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలో..



నందలూరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

ఓబులవారిపల్లె : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ముప్పాల గాంధీ రాజు బుధవారం అనంతరాజుపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వెంకటరామరాజు, జెడ్పీటీసీ పాలెంకోట రతమ్మ, చంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామ పంచాయతీలో క్యాటిల్ షెడ్, నల్లగుట్టపల్లె కేజీబీ పాఠశాల దగ్గర సీసీ రోడ్డు, సుద్దమళ్ల జీపీలో క్యాటిల్‌షెడ్‌ను బుధవారం జిల్లా నీటి యాజమన్య సంస్థ పీడీ వెంకటరత్నం తనిఖీ చేశారు. అనంతరం స్త్రీ శక్తి సభా భవన్‌లో ఉపాధి సిబ్బంది అందరితో అన్ని ప్యారమిటర్స్ మీద సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. క్యాటిల్ షెడ్లు మండలంలో 74 మంజూరు కావడం జరిగిందని, ఈనెల 31వ తేదీలోపు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

వీరబల్లి : మండలంలోని గడికోట పంచాయతీ తువ్వ హరిజనవాడలో ముగ్గురు వ్యక్తులు జూదం ఆడుతున్నారన్న సమాచారంతో దాడులు చేసి అదుపులోకి తీసుకున్నట్టు ఎస్‌ఐ మోహన్‌నాయక్ తెలిపారు. అలానే వారివద్ద నుంచి రూ.700లు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పోటీతత్వాన్ని పెంపొందించేందుకే ప్రాజెక్ట్ ఎక్స్‌పో



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ అధికారులు

లక్కిరెడ్డిపల్లి : విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న కలామ్స్ విజన్ 2024 సైంటిఫికల్ ప్రాజెక్టు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ చక్రేనాయక్, రామాంజులు, ప్రాజెక్టు డైరెక్టర్ వినయ్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ వినయ్ కుమార్‌తో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చక్రేనాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన దోహదపడుతుందన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ ప్రాజెక్టులను ప్రదర్శించే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 62814 53550, 93919 32752 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పింఛన్‌పై విచారణ

పెనగలూరు : మండలంలోని ఈటమాపురం గ్రామంలోని పింఛన్‌పై బుధవారం సచివాలయంలో ఎంపీడీఓ విజయారావు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే వేములయ్య అనే పింఛన్‌దారుడు అధికారులకు లంచం ఇచ్చినట్లు ఫిర్యాదు అందడంతో సచివాలయంలో సిబ్బందితో కలిసి అధికారులు విచారణ చేపట్టారు. మొదట ఫోన్ ద్వారా వేములయ్యను అధికారులు సంప్రదించగా లంచం ఇచ్చినట్టు చెప్పగా నేరుగా విచారణకు వచ్చిన అధికారులకు సెల్‌లో పిల్లలు తెలియక తప్పుడు సమాచారం ఇచ్చారని, తనను ఎవరూ లంచం అడుగలేదని వేములయ్య తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా విచారణలో సచివాలయ సిబ్బంది లంచం తీసుకునట్లు తేలిందని అధికారులు తెలియజేశారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు వివిధ రకాల పండ్లు, ఫలహారాలతో అభిషేక పూజలు నిర్వహించారు. అలానే వినాయక, సుబ్రమణ్యతోపాటు పలు దేవతా ప్రతిమలకు విశేష పూజలు చేసి అలంకరించారు. అంతకుముందు అయ్యప్పకు గురుస్వామి సత్యనారాయణ స్వామి వారికి, పడిమెట్లకు పూజలు జరిపారు. పూజల్లో మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం మాలధారులకు పిచ్చిరెడ్డి, లక్ష్మీదేవి దంపతులు భిక్షను ఏర్పాటు చేశారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

రాజంపేట : బోయనపల్లిలోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో బుధవారం బి.ఫార్మసీ, ఫార్మా డీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తమ కళాశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలను పెట్టుకుంటారని, వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని, పట్టుదల, కృషితో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గొప్ప కీర్తిని తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి ద్వారకా గోపినాథ్ రెడ్డి ఔషధ తయారీ విద్య గొప్పతనాన్ని విద్యలో ఉండే అవకాశాలను ఉద్యోగ కల్పన గురించి వివరించారు.

సస్యరక్షణ చర్యలు సకాలంలో చేపట్టాలి



రాజంపేట రూరల్: అవగాహన కల్పిస్తున్న అధికారులు



సిద్దవటం: మాట్లాడుతున్న ఏఓ రమేష్‌రెడ్డి

సిద్దవటం : వరి సాగు చేసిన రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయధికారి కె.రమేష్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని టక్కోలు, లింగంపల్లె గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి క్షేత్ర సందర్శన, తదుపరి గ్రామ సభ నిర్వహించామన్నారు. వరి నారుమళ్లలో అక్కడక్కడా కాండం తొలుచు పురుగు, ఎర్రతెగుళ్లను గుర్తించామన్నారు. దీని నివారణకు 5 సెంట్ల నారుమడికి 1 కిలో కార్బోప్యూరాన్ గుళికలు వేసుకోవాలని రైతులకు తెలియజేశామన్నారు. తదుపరి టక్కోలు రైతు సేవా కేంద్రంలో ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి ప్రతి రైతుకు వివరించాలని చెప్పామన్నారు. సిబ్బంది అందరూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వరిలో ఆకు ముడత, పచ్చదోమ, ఆకునల్లి నివారణ చర్యలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట రూరల్ : మామిడి రైతులు వాతావరణ ఆధారిత పంట బీమాను సద్వినియోగించుకోవాలని మండల ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారిణి జి.రాజకుమారీలు రైతులను కోరారు. మండల పరిధిలోని పెద్దకారంపల్లె, హస్తవరం రైతు సేవ కేంద్ర పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పొలంబడి ఆవశ్యకతను తెలిపారు. ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్ ద్వారా ప్లాస్టిక్ మల్చింగ్, తైవాన్ స్ప్రేయర్లు, కలెక్షన్స్ సెంటర్ల రాయితీలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పొలంబడి ముఖ్య ఉద్దేశం రైతులకు వ్యవసాయం లాభాసాటిగా చేయడమేనన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ప్రకృతి వ్యవసాయంతో సాధించవచ్చని రైతులు ఈ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం మానవాళికి ఆరోగ్యకరం అని తెలియజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌ఏ సంపూర్ణ, సీఆర్‌పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం



రిలే దీక్షలో గిరిజన గురుకులాల ఉపాధ్యాయులు

రాయచోటి అర్బన్ : ఉద్యోగ భద్రతను కోరుతూ గిరిజన ఉపాధ్యాయులు చేస్తున్న ఉద్యమం తీవ్రతరం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ గిరిజన గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. ఉపాధ్యాయులకు శ్రీనివాసులు పూలమాలలు వేసి దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులు న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిమోషన్ ఇచ్చి పార్ట్‌టైం టీచర్స్‌గా మార్చిన సంస్కృతి దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన గురుకుల ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పదోన్నతి కల్పించడంతోపాటు 2022 పీఆర్‌సీ ప్రకారం జీతాలను పెంచాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, కోశాధికారి హరి శర్మ, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్ రాజు, యూఈసీడబ్ల్యూయు డిస్కమ్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, గురుకుల ఉపాధ్యాయులు మహదేవ్, విజయకుమారి, స్వర్ణ, లక్ష్మీదేవి, రెడ్డెమ్మ, ప్రదీప్‌తోపాటు జిల్లాలోని పలుపాఠశాల ఉపాధ్యాయులు, సీఐటీయూ నేతలు మాధవయ్య, రామాంజులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిషోర బాలికల వికాసానికి కృషి చేయాలి

రాయచోటి అర్బన్ : కిషోర బాలికలకు అన్ని విషయాలపై సంపూర్ణమైన అవగాహన తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ సుగుణ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో కిషోర వికాసంపై అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులందరూ కిషోర బాలిక వికాసానికి కృషి చేయాలన్నారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలంతా తప్పకుండా చదువుకునేలా వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాల గురించి బాలికలతోపాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలంటూ కోరారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే సదరు సమాచారాన్ని అధికారులకు తెలియజేసి బాల్యవివాహాలను అడ్డుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిలో పాఠశాలల్లో చేర్పించి చదుదుకునేలా చూడాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదే అన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శ్రీనివాసులురెడ్డి, యండపల్లె పీహెచ్‌సీ వైద్యురాలు శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు నాగమణి, సుబ్బమ్మ, జ్యోతితోపాటు ఏఎన్‌ఎంలు, ఆశలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

'వెలుగు'తున్న నిర్లక్ష్యం



కొత్తపల్లి ప్రాంతంలో వెలుగుతున్న వీధి దీపాలు



మాసాపేటలోని ఓ వీధిలో..

రాయచోటి మునిసిపల్ పరిధిలో పలు వార్డులలో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఎల్‌ఈడీ వీధి దీపాలు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వెలుగుతూనే ఉంటాయని పలువురు ప్రజలు నిట్టూరుస్తున్నారు. దానికితోడు వాటికి ఏర్పాటు చేసిన స్విచ్చులు ఎక్కడ ఉన్నాయో తెలియక పోవడం తాము ఆఫ్ కూడా చేయలేకున్నామని చెప్పారు. మునిసిపల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాత్రింబవళ్లు వీధి దీపాలు వెలిగితే విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తాయి. అవి మునిసిపాలిటీపై భారం పడుతుంది. అంతేకాకుండా ఇలా రాత్రింబవళ్లు వెలుగుతూనే ఉంటే ఎల్‌ఈడీ బల్బులు త్వరగా కాలిపోతాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు పగలు ఆపేలా, రాత్రి వెలిగించేలా ఏర్పాటు చేయాలని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

– రాయచోటి (జగదాంబసెంటర్)